

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



## కర్నూలు | నంద్యాల

మంగళవారం | 23 జులై 2024 | పేజీలు 8


# మంత్రి 'రాజరికం'

- ఎమ్మెల్యేకూ తప్పని వెయిటింగ్
- సహనం నశించి లోపలకు వెళితే అంత తొందరెందుకంటూ ఆగ్రహం

**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నెల రోజులైంది. అప్పుడే అలకలు ప్రారంభమయ్యాయి. ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యే ఒకరికి ఒక మంత్రి నుండి చేదు అనుభవం ఎదురైందట. మునిసిపల్ కమిషనర్‌గా తనకు అవకాశం ఇవ్వాలంటూ ఒక అధికారి ఉమ్మడి జిల్లాకు చెందిన ఒక ఎస్సీ ఎమ్మెల్యే సిఫారసు కోసం వెళ్లాడు. సిఫారసు లేఖ ఇస్తూనే మంత్రి గారిని కూడా కలుద్దాం పద అంటూ ఆ అధికారిని ఎమ్మెల్యే మంత్రి కార్యాలయానికి తీసుకెళ్లాడట. తాను వచ్చానంటూ మంత్రికి ఆయన పిఏ ద్వారా సమాచారం ఇచ్చిన ఎమ్మెల్యేకు సార్ బిజీగా ఉన్నారు, కాస్త వెయిట్ చేయండంటూ సమాధానం వచ్చింది. దీంతో మంత్రి గది బయట అరగంట పాటు వెయిట్ చేసి విసుగు చెందిన ఆ ఎమ్మెల్యే చివరకు మంత్రి గారి గది తలుపు తోసుకుని లోపలకు వెళితే వెయిట్ చెయ్యమన్నాను కదా? తొందర ఎందుకంటూ ఆ మంత్రి 'రాజరికం' ప్రదర్శించారట. తన ఛాంబర్‌లోకి వచ్చిన ఎమ్మెల్యేను కనీసం కూర్చోమని కూడా చెప్పకుండానే విషయం తెలుసుకున్న సదరు మంత్రి బదిలీల విషయం ఇప్పుడు మాట్లాడేదేమీ లేదు,మళ్లీ ఎమ్మెల్యేలందరితో సమావేశం ఏర్పాటు చేస్తా అప్పుడు మాట్లాడుకుందాం అంటూ దాటవేయడంతో పాటు ఇక వెళితే మంచిదన్నట్లుగా వ్యవహరించారట. దీంతో చిన్నబుచ్చుకోవడం ఆ ఎమ్మెల్యేకు తప్పలేదు.

మిగతా 2లో

- సోమిశెట్టి హరి పేరును ప్రతిపాదిస్తున్న మంత్రి టిజి.భరత్
- లక్కసాగరంకు ఇవ్వాలంటున్న కోట్ల సూర్య
- పోటీలో తిక్కారెడ్డి, ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి, ధర్మావరం సుబ్బారెడ్డి
- అంతా హేమాహేమీలే..పదవి దక్కేదెవరికీ?

**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :** తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రివర్గంలో చోటు సంపాదించుకున్న టి.జి.భరత్ కర్నూలు నగరానికి చెందిన సోమిశెట్టి హరికుమార్ పేరును కుడా చైర్మన్ పదవికి సిఫారసు చేసినట్లు తెలుస్తోంది.

మిగతా 2లో

## కుడా చైర్మెన్ రేసులో

# ఐదుగురు

రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి రావడంతో ఆ పార్టీ నేతల్లో నామినేటెడ్ పదవులపై ఆశలు పెరిగాయి. నామినేటెడ్ పదవుల పంపిణీకి ముఖ్యమంత్రి ఎప్పటి నుండి శ్రీకారం చుడతారో తెలియకపోయినా ఆయన వద్దకు సిఫారసులు మాత్రం చేరిపోతున్నాయి. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారిపై ఆశావహులు పెద్ద ఎత్తున ఒత్తిడి తెస్తున్నారు. ఆశావహులు ఏకంగా తమకు కావలసిన పదవి ఏమిటన్నది నిర్ణయించుకుని నేతల వద్దకు వచ్చి ఆ మేరకు సిఫారసులు అడుగుతున్నారు. ఈ నేపథ్యంలో కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ పదవికి భారీ డిమాండ్ వచ్చి పడింది. దాదాపు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కుడా పరిధి ఉండడం ఈ డిమాండ్‌కు కారణంగా కనిపిస్తోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాను కర్నూలు, నంద్యాల జిల్లాలుగా విభజించిన తర్వాత కూడా కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా)ని మాత్రం ఉమ్మడిగా ఉంచారు. ఇప్పటికిప్పుడు దీన్ని రెండు భాగాలుగా విభజించే అవకాశాలు కనిపించకపోవడంతో చైర్మన్ పదవి కోసం చాలా మంది పోటీపడుతున్నారు. కర్నూలు,నంద్యాల జిల్లాల నుండి 'కుడా' చైర్మన్ పదవి కోసం ప్రభుత్వం వద్దకు ఇప్పటికే పలు సిఫారసులు వెళ్లాయి. కుడా చైర్మన్‌గా గతంలో సోమిశెట్టి వెంకటేశ్వర్లు (తెదేపా) పని చేయగా, వైకాపా ప్రభుత్వంలో కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి చైర్మన్‌గా పని చేశారు.



ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి



ధర్మవరం సుబ్బారెడ్డి



సోమిశెట్టి హరి



తిక్కారెడ్డి



లక్కసాగరం లక్ష్మీరెడ్డి



వేపదారు శివ లింగానికి చివరి హారతులిస్తున్న పురోహితులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్:** శ్రీశైల జలాశయంలోకి ఎగువ ప్రాంతాల నుంచి అధిక వరద నీరు వచ్చి చేరుతుండడంతో జలాశయంలో రోజురోజుకు నీటి మట్టం పెరుగుతుంది. ఈ క్రమంలో కొత్తపల్లి మండలంలో ఉన్న సంగమేశ్వరం ఆలయం నీటిలో మునగనుంది. జలాశయానికి మూడు రోజుల నుంచి అధికనీరు వస్తుండడంతో సంగమేశ్వరం ఆలయం వద్దకు నీరు చేరుకున్నాయి. గర్భగుడిలో నీరు ప్రవేశించి వేపదారు శివలింగం పూర్తిగా నీట మునగనుంది. ఈ క్రమంలో ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో ఉన్న వేపదారు శివ లింగానికి నీట మునగనున్న సమయంలో మహా మంగళ

మిగతా 2లో

# నీట మునగనున్న సంగమేశ్వరాలయం



సంగమేశ్వరం ఆలయం దృశ్యం



# వ్యవస్థలు నిర్వీర్యమైతే ఇలాగే ఉంటుంది..!

- ముచ్చుమర్రి బాలిక అదృశ్యమైన ఘటనే సాక్ష్యం
- ప్రజా,కుల సంఘాలు,రాజకీయ పార్టీలు సైతం మౌనం
- తాజా పరిస్థితి పై కొత్త ప్రభుత్వ తీరు పై పలు అనుమానాలు

**కర్నూలు, సూర్య ప్రతినిధి :** వ్యవస్థలు నిర్వీర్యమైతే చివరకు మూల్యం చెల్లించాల్సిందే ప్రజలేనన్నది తేలిపోయింది. పాలకులు రాజ్యాంగ వ్యవస్థలను తమకనుకూలంగా మార్చుకొని పాలన కొనసాగిస్తే ప్రజాస్వామ్యంలో రారాజులుగా వెలగాల్సిన సామాన్యులు రాజుల వద్ద బానిసలుగా బతకాల్సి వస్తుందని నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో అదృశ్యమైన ఎనిమిది సంవత్సరాల చిన్నారి

మిగతా 2లో

# తుంగభద్ర డ్యాం మూడు గేట్లు ఎత్తి నీరు విడుదల

- నదికి నీటిని విడుదల చేసిన బోర్డు అధికారులు
- నదితీర ప్రాంతాల వాసులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- హెచ్‌ఎల్‌సికి నీటిని విడుదల చేసిన బోర్డు సెక్రటరీ
- హెుళగుందకు చేరిన తుంగభద్ర నీరు..పూజలు చేసిన సెక్షన్ అధికారులు



2లో

డ్యాం మూడు గేట్లు ద్వారా పారుతున్న నీరు

# కుడా ఛైర్మెన్ రేసులో ఐదుగురు

(మొదటి పేజీ తరువాయి)

కోడుమూరులో తెదేపా అభ్యర్థి గెలుపును భుజాన వేసుకుని గెలిపించుకున్న ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి కూడా కుడా ఛైర్మన్ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు వద్ద ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు సమాచారం. ఇప్పటి వరకు తనకు ఎలాంటి పదవులు దక్కలేదన్న విషయాన్ని ముఖ్య మంత్రి తో చర్చల సమయంలో విష్ణు చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. రాజకీయంగా ఎన్ని రకాల ఇబ్బందులు ఎదురైనా, తెదేపాలోనే కొందరు తనకు వ్యతిరేకంగా పని చేసినా పార్టీలోనే కొనసాగానని, ఎన్నికల్లో కోడుమూరులో కీలకమైన నేతలు సహకరించకపోయినా అభ్యర్థి గెలుపు కోసం అహర్నిషలు కృషి చేసానని ఆయన చంద్రబాబుతోపాటు లోకేష్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఇక, ఎన్నికల ముందు వరకు డోన్ అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా ఇంఛార్జ్‌గా ఉండి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన తనకు చివరి క్షణంలో టికెట్ నిరాకరించిన అంశాన్ని ప్రస్తావిస్తూ తనకు కుడా ఛైర్మన్ పదవిని ఇవ్వాలని ధ ర్మవరం సుబ్బారెడ్డి కోరినట్లు సమాచారం. కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డిని డోన్ నుండి పోటీ చేయించడంతో ధర్మవరం సుబ్బారెడ్డికి టికెట్ దక్కలేదు. టికెట్ దక్కకపోవడంతో అలిగిన ఆయన స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు ప్రయత్నించారు. పార్టీ అధిష్టానం నచ్చచెప్పడంతో ధర్మవరం పార్టీలోనే కొనసాగారు. ఇక, డోన్ ఎమ్మెల్యే, తెదేపా జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డికి ప్రధాన అనుచరుడైన లక్కసాగరం లక్ష్మిరెడ్డి పేరు కూడా ఈ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే కోట్ల లక్ష్మిరెడ్డి పేరును అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారని చెబుతున్నారు. ఇక ఈ పదవి కోసం మంత్రాలయం టికెట్ ఆశించి భంగపడ్డ తిక్కారెడ్డి పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. 2019లో జరిగిన ఎన్నికల్లో మంత్రాలయం నుండి పోటీ చేసి బుల్లెట్ గాయాల పాలైన తిక్కారెడ్డి 2024లోనూ మళ్లీ పోటీ చేయాలని భావించారు. అయితే అధిష్టానం ఆయనను పక్కన పెట్టి రాఘవేంద్రరెడ్డికి టికెట్ ఇచ్చింది. అలిగిన తిక్కారెడ్డికి జిల్లా పార్టీ అధ్యక్ష స్థానాన్ని కట్టబెట్టింది. ఇప్పుడు ఆయన కుడా ఛైర్మన్ పదవి కోరుతున్నట్లు తెలుస్తోంది. మరి కొందరి పేర్లు కూడా ప్రతిపాదనల్లో ఉన్నట్లు తెలుస్తున్నా ఈ ఐదుగురు కీలకంగా మారారు. సోమిశెట్టి హరికుమార్‌కు మంత్రి టి.జి.భరత్ అండ ఉండగా, లక్కసాగరం లక్ష్మిరెడ్డికి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి మద్ధతు ఉంది. ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి కోడుమూరు తెదేపా అభ్యర్థిని గెలిపించడంలో కీలకంగా వ్యవహరించగా, ధర్మవరం సుబ్బారెడ్డి, తిక్కారెడ్డిలు 2024 ఎన్నికల్లో టికెట్లు వదులుకోవలసి వచ్చింది. అందరూ హేమాహేమీలే అయిన నేపధ్యంలో కుడా ఛైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందన్నది ఆసక్తిని రేకెత్తిస్తోంది. అధిష్టానానికి కూడా ఇది పెద్ద తలనొప్పి వ్యవహారంగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# మంత్రి 'రాజరికం'

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఆయన అలకబూనినట్లు తెలుస్తోంది. ఎస్సీలుగా పుట్టినందుకే తమకీ పరిస్థితి అంటూ గొణుక్కోవడం మంత్రి గారి ఛాంబర్ వద్ద ఉన్న కొంత మంది చెవుల్లో పడిందట. అదిప్పుడు ఆ నోటా ఈ నోటా బయటకు వస్తోంది.

# నీట మునగనున్న సంగమేశ్వరాలయం


నదీ జలాలకు హారతులిస్తున్న పురోహితులు

(మొదటి పేజీ తరువాయి)

హారతులిచ్చి హోమం చేపట్టారు. సప్త నదుల కు మహా మంగళ హారతులతో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ప్రతి ఏడాది సంగమేశ్వ ర ఆలయం నీట మునిగే సమయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సంగమేశ్వర ఆలయం ప్రతి ఏడాది జలాశయంలో నీటి మట్టం ఎక్కువైతే పూర్తిగా నీటమునిగి దాదాపు ఆరు నెలల పాటు నీటిలో మునగనుంది. నీటి మట్టం పూర్తిగా తగ్గిన తర్వాత బయల్పడి వేపదారు శివ లింగానికి పూజలు జరగడం విశేషం. ఈ క్రమంలోనే సోమవారం సంగమేశ్వరం ఆలయం చుట్టూ నీరు చేరుకొని ఆలయంలోకి ప్రవేశించే అవకాశం ఉంది.

# తుంగభద్ర డ్యాం మూడు గేట్లు ఎత్తి నీరు విడుదల

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** కర్ణాటక విజయనగర (హోస్పే ట్) జిల్లా వద్ద ఉన్న తుంగభద్ర డ్యాంకు ఉన్న 33 క్రషర్ గేట్లలో సోమవారం బోర్డు సెక్రటరీ ఓఆర్‌కే.రెడ్డి పూజలు చేసి3గేట్లను ఎత్తి నదికి నీటిని విడుదల చేశారు.తుంగభద్ర జలాశయం ఎగువ ప్రాంతంలో కురుతున్న భారీ వర్షాలకు జలాశయానికి ఉధృతంగా వరద నీరు వచ్చి చేరుతుండడం తో జలాశయం పూర్తీ మట్టంకు నీరు చేరుదలలో ఉంది. ఒక లక్ష 13 వేలకు పైగ వరద నీరు జలాశయానికి వచ్చి చేరుతుండడంతో కెపాసిటి గరిష్ట నీటి సామర్థ్యం 105. 788 టీఎంసీల కాగ కనీష్ట నీటి సామర్థ్యం 85 టీఎంసీల పైగ నిల్వకు చేరడంతో వరద ఉధృతి ఆధారంగా డ్యాం గేట్లను ఎత్తి నదికి నీటిని విడుదల చేశారు.వరద ప్రభావం బట్టి డ్యాంకు మరి కొన్ని గే ట్లను ఎత్తే అవకాశం ఉందని ఆధికార వర్గాలు తెలిపారు.1633 అడుగుల పూర్తీ నీటి మట్టం గాను 1627 అడుగుల నీటి మట్టం ఉంది.నదికి నీటిని విడుదల చేయడంతో అటు కర్ణాటక ప్రాంతాల్లో


నిండు కుండలా తొణికిసలాడుతున్న తుంగభద్ర జలాశయం

కంప్లీ గంగావతి,కారటిగి,శిరుగుప్ప,ఆంధ్రాలోని కౌతాళం, మంత్రాలయం,కర్నూల్ ప్రాంతాల వాసులు ఆప్రమత్తంగా ఉండాలని అధికారులు మొదటి హెచ్చరిక జారీ చేశారు.

**హెచ్ఎల్‌సీకి నీటిని విడుదల చేసిన బోర్డు సెక్రటరీః** తుంగభద్ర జలాశయం నుండి హై లేవెల్ (హెచ్ఎల్‌సీ) కాలువకు సోమవారం బోర్డు సెక్రటరీ ఓఆర్‌కే.రెడ్డి పూజలు చేసి 500 క్యూసేక్స్‌ల నీటిని విడుదల చేశారు.విడుదల చేసిన నీరు అనంతపురం జిల్లా ప్రాంతాల్లో ఉన్న కాలువ లకు పారుతుంది.రైతులకు సాగు నీరు,ప్రజలకు తాగునీ టిని అందిస్తున్నారు.నీటి విడుదల కార్యాక్రమంలో ఈఈ రవిచంద్ర,ఎస్‌డిఒ కృష్ణకుమార్,జేఈలు రాఘవేంద్ర, జెడెప్ప, వర్క్ఇన్స్‌ఫేక్టర్‌లు రాఘవేంద్ర,రాము పాల్గొన్నారు.

**హొళగుందకు చేరిన తుంగభద్ర నీరు..పూజలు చేసిన అధికారులుః** తుంగభద్ర జలాశయం నుండి విడుదల చేసిన నీరు హొళగుంద నాలుగవ సబ్ డివిజన్‌కు చేరడంతో 184వ కిలో మీటర్ వద్ద కాలువలో సోమవారం తెల్లవారి జామున ఎస్‌డిఒ ప్రసన్నకుమార్,జేఈలు నవజీవన్‌రెడ్డి,గోఫిచంద్ గంగామాతకు ప్రత్యేకంగా పూజలు చేశారు.కోత్త నీరు కాలువకు చేరడంతో మండల పరధిలోని రైతులు కూడా గంగామాతకు ప్రత్యేకంగా పూజలు చేసి నెత్తిన జల్లుకున్నారు.కాలువ పారుతున్న నీరు మంగళవారం ఆంధ్రా సరిహద్దు 250 కిలో మీటర్


పూజలు చేసి గేట్ల సుచ్ ఆన్ చేస్తున్న బోర్డు సెక్రటరీ ఓఆర్‌కే.రెడ్డి

హనవాళు సెక్షన్‌కు చేరనున్నాయి.కాలువకు నీరు చేరడంతో రైతులు,ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.మన పాంతాంలో దిగువ కాలువ ప్రవహిస్తుండడంతో సాగు,తాగునీటికి చాలా అనుకూలంగా ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.పూజా కార్యాక్రమంలో ఎల్ఎల్‌సి సిబ్బంది రఫిక్,చిన్ను,గౌస్,వీరేశ్ పాల్గొన్నారు.

# వ్యవస్థలు నిర్వీర్యమైతే ఇలాగే ఉంటుంది..!

(మొదటి పేజీ తరువాయి)

సంఘటన గుర్తు చేస్తోంది. ఆ గ్రామంలో చిన్నారి అదృశ్య మైందని పోలీసులకు ఫిర్యాదు అందినా దర్యాప్తు నిర్వహిం చడంలో జాప్యమైంది. దాంతో చిన్నారి విషయం మిస్టరీగా మారి ఇప్పటి వరకు ఏం జరిగిందన్నది పోలీసులు తేల్చలేకపోయారు. కేవలం పోలీసుల అదుపులో ఉన్న నిందితులు చెప్పిన మాటలను బట్టి వారు ఇప్పటి వరకు దర్యాప్తు జరిపారు. బాలికను 15 ఏళ్ల లోపు బాలురు ముగ్గురు కలిసి అత్యాచారం చేసిన తరువాత హత్య చేశారని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని బాలురు అంగీకరించారని వారంటున్నారు. హత్య అనంతరం బాలిక శవాన్ని నిందితుల్లో ఒక బాలుడి తండ్రి, పెదనాన్నలు కలిసి కృష్ణా నదిలో రాయి కట్టి వేశారని, వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చుతామని నంద్యాల జిల్లా ఎస్పీ వెల్లడించి ముమ్మందు దర్యాప్తు కొనసాగుతుం దని చెప్పారు. ఆ తరువాత రెండు రోజులకే అదే బాలుడి మేనమామ అనుమానాస్పద మృతి ఘటన చోటు చేసుకొంది. ఈ ఘటనకు పోలీసులు కారణమని కొందరు, కాదని మరి కొందరు చెప్తున్నా సదరు వ్యక్తి మరణానికి అస లు కారణం అతనిలో ఉన్న భయమేనని పోలీసులు తేల్చేశా రు. దాంతో ముచ్చుమర్రి బాలిక అదృశ్యం ఘటన మిస్టరీ గానే మిగిలిపోయింది. అసలు ఏం జరిగిందన్న విషయం పోలీసులు కనుగొనలేకపోవడం వ్యవస్థ నిర్వీర్యం కావడమే నని మేధావులు స్పష్టం చేస్తున్నారు. గత అయిదేళ్లలో రాష్ట్ర పోలీసు వ్యవస్థపై పడిన మచ్చ కొత్త ప్రభుత్వంలోనూ కొనసాగుతోందని వారంటున్నారు. గత అయిదేళ్ల కాలంలో పాలకుల ఆగ్రహానికి, అనేక వేధింపులకు గురై ఆ తరువాత అనారోగ్యంతో మరణించిన డాక్టర్ సుధాకర్, ఎమ్మెల్సీ డ్రైవర్ హత్య ఘటన, అంతకు ముందు మాజీ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖరరెడ్డి స్వయానా సోదరుడు వైఎస్ వివేకానంద రెడ్డి హత్య ఘటనతో పాటు అనేక కేసుల దర్యాప్తు సరైన దిశలో చేపట్టకపోవడం వల్లే పోలీసు వ్యవస్థ అనేక ఆరోపణలు ఎదుర్కొంది. కోర్టులు సైతం వారి పని తీరును తప్పు పడుతూ పలు కేసుల్లో నిందితుల రిమాండును సైతం తిరస్కరించి పంపిన ఘటనలు చోటు చేసుకున్నాయి. చివరకు పోలీసు వ్యవస్థ ఎంతకు దిగజారిందంటే దళితులపైనే ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసు నమోదు చేశారంటే పాలకుల నుంచి ఒత్తిడి ఏ స్థాయిలో ఎదుర్కొన్నారో అర్థమవుతోందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. పోలీసులు నేరస్థుల కంటే ఏమీ తెలియని అమాయకులపై తమ ప్రతాపాన్ని చూపడం ప్రారంభించారు. పాలకుల ఒత్తిడితో వాక్‌స్వాతంత్ర్యాన్ని కూడా సామాన్యుడు వినియోగించుకునే పరిస్థితి కల్పించడంతో ప్రజలు నోరు మెదపడానికి భయపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారని అనేక మందిని వేధింపులకు గురి చేశారు. దీంతో రాష్ట్రంలో ఒక భయానక వాతావరణం నెలకొని ఉంది. దీని కారణంగే ప్రజలు తమ ప్రతాపాన్ని ఎన్నికల్లో చూపించి ప్రజాస్వామ్యం అంటే ఏంటో చూపించారు.

అయితే కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి అత్యా చార ఘటన బాపట్ల జిల్లాలో చోటు చేసుకొంది. అప్పటికి హోం మంత్రిగా అనిత ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది గంటలకే జరుగడం ఆమె వెంటనే అక్కడికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించడం చకచకా జరిగిపోయారు. సంఘటన జరిగిన 48గంటల్లో పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని కోర్టు హాజరు పర్చడంతో ప్రజలు సంతోషించారు. అయితే ముచ్చుమర్రిలో ముక్కు పచ్చలా రని బాలిక అదృశ్యమైతే పోలీసులు సరైన సమయంలో స్పందించకపోవడానికి కారణం రాజకీయ నేతలేనన్న ఆరోపణలు ఉన్నాయి. బాలిక అదృశ్యమైన రోజు చీకటి పడిన తరువాతే బాలికతల్లిదండ్రులు బాలికకోసం వెతకడ ం ప్రారంభించడంతో పాటు అదే గ్రామంలో ఉన్న పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని ప్రజలు భావిస్తున్నారు. పోలీసులు దర్యాప్తును రాత్రి చేపట్టి ఉంటే బాలిక శవం తరలింపును అడ్డుకునే అవకాశం ఉండేదని అదే గ్రామంలో చర్చ సాగుతోంది. దాంతో బాలిక మృతికి అసలు కారణాలు వెలుగులోకి వచ్చేవని వారంటున్నారు. అలా జరుగకపోవడంతో అసలు ఏం జరిగిందన్నది మిస్టరీ గా మిగిలిపోయింది. అయితే ఈ ఘటన విషయంలో ప్రభుత్వం కూడా అనుకున్న స్థాయిలో స్పందించక పోవడ ం వెనుక కారణాలు ఏంటన్నది ఇపుడు చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం స్పందించకపోవ డానికి కారణం ఏదై నా కావచ్చు కానీ ఇలాంటి దుర్ఘటనల ను ఎదుర్కొనాల్సిన ప్రతిపక్ష పార్టీలు, ప్రజా, కుల సం ఘాలు సైతం తూతూ మంత్రంగా నిరసన తెలిపాయే కాని అసలు చేయాల్సి ఉద్యమాన్ని చేపట్టకపోవడానికి పోలీసులు గతంలో వ్యవహరించిన తీరు వల్ల ఏర్పడిన భయమేనని ప్రజలు పేర్కొంటున్నారు. గతంలో తాము వ్యవహరించిన తీరు మళ్లీ ప్రజల్లో చర్చ సాగుతుందన్న ఉద్ధేశ్యంలో వైసిపి గట్టి గా తమ వాణి వినిపించలేకపోయిం దని భావిస్తున్నారు. ఇక కాంగ్రెస్, వామపక్ష పార్టీలు పోలీసు కేసులు ఎదుర్కొన డం ఇష్టం లేకనే పెద్దగా స్పందించ లేదని స్పష్టమవుతోంది.

ముచ్చుమర్రి ఘటనతో వ్యవస్థలు నిర్వీర్యమై తే పరిస్థితులు ఇలాగే ఉంటాయన్నది మేధావులు వెల్లడిస్తు న్నారు. బాలిక విషయంలో అసలేం జరిగిందో పోలీసులు కనుగొనలేకపోవడం ఆ వ్యవస్థలో ఉన్న లోపాలే కారమణి స్పష్టం చేస్తున్నారు. పోలీసులు తమ శైలిలో విచారణ నిర్వహించి ఉంటే పూర్తి స్థాయిలో వాస్తవాలు, అవసరమైన సాక్ష్యాధారాలు బయటపడేవని వారంటున్నారు. నిర్వీర్యమై న వ్యవస్థలను గాడిన పెడతారని ప్రజలు కోటి ఆశలతో కొత్త ప్రభుత్వంపై నమ్మకంతో ఉన్నారని అయితే ముచ్చు మర్రి ఘటన ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని భావిస్తున్నా రు. అయితే ఒక్క ఘటనతో ప్రభుత్వంపై నిందను పూర్తిగా మోపలేమని మరి కొంత సమయం వేచి చూస్తే అర్థమ వుతుందని పేర్కొంటున్నారు. ముచ్చుమర్రి ఘటన కొత్త ప్రభుత్వానికి ఒక మచ్చని మిగిల్చిందని స్పష్టం చేస్తున్నారు. ఈ మచ్చని తొలగించుకొని వ్యవస్థను గాడిలో పెట్టకపోతే ప్రజలు మరో ప్రత్యామ్నాయాన్ని వెతుక్కొంటారని హెచ్చరిస్తున్నారు.

# అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని అదనపు కమిషనర్ రామలింగేశ్వర్ ఆదేశించారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 16అర్జీలు వచ్చాయి. తమ కాలనీలో డ్రైనేజీ కాలువలు, తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని తుంగభద్ర కాలనీకి చెందిన ప్రజలు వినతి అందించారు. నీటి వృధాను అరికట్టాలని బిక్యాంపుకు చెందిన నరాల చంద్రారెడ్డి ఫిర్యాదు చేశారు. తమ కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని మైత్రీ హోమ్స్‌కు చెందిన తులసిరెడ్డి, రమేష్ కోరారు. చెక్‌పోస్టు సమీపంలోని నాజర్ కాలనీ, జయరాంనగర్ కాలనీల్లో డ్రైనేజీ కాలువలు నిర్మించాలని రంగన్న, యేసయ్య, వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యధికారి విశ్వేశ్వరెడ్డి,



అర్జీలు అందజేస్తున్న దృశ్యం

ఆర్ఓ జునైద్, డీసీపీ సంధ్యా, డీపీవో ఉమేస్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు సత్‌ప్రవర్తన, క్రమశిక్షణ ఎంతో అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న గంటా సుబ్బారావు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** విద్యార్థులకు సత్‌ప్రవర్తన , క్రమశిక్షణ ఎక్కువ అవసరమని బనగానపల్లె సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గంటా సుబ్బారావు అన్నారు. సోమవారంనాడు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు పిల్లలు, సామాజిక బాధ్యత అనే అంశంపై ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు డి. నాగరాజు అద్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బనగానపల్లె సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గంటా సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో పెరిగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు బాల్యంలో దారి తప్పి చెడు అలవాట్లకు బానిసైతే జీవితం దుర్భరమైనదే గాక తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు , పాఠశాలకు చెడ్డపేరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రిష్టా రెడ్డి, ప్రసాద రెడ్డి, ఖాద్రీ, బాలపుల్లయ్య, స్వర్ణలత, జరీనా బేగం, బాల ఓబులమ్మ, వరలక్ష్మీ, రేణుకాదేవి, శశికళ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ పాఠశాల విద్యార్థులకు బస్సుసౌకర్యం

– ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు, తల్లిదండ్రులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పట్టణ శివార్లలోని ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యంను పునరుద్దరించినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో పట్టణ శివార్లలోని ఉ ర్దూ పాఠశాలకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన బస్సును రద్దు చేయడం జరిగిందన్నారు. పాఠశాలకు వెళ్లేందుకు తమ పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని శ్రీశైలం నియోజకవర్గ శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరామన్నారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత ఆర్టిసి అధికారులతో మాట్లాడి పట్టణ శివార్లలో ఉన్న ఉర్దూ పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం కల్పించాలని చెప్పి బస్సును



ఉర్దూ ఉన్నత పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించిన దృశ్యం

ఏర్పాటు చేశారని అన్నారు. విద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించినందుకు థాంక్యూ ఎమ్మెల్యే సార్ అంటూ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దోమల నివారణ మందు పిచికారి

**కోడుమూరు,మేజర్న్యూస్:** పట్టణంలోని ఏపీ మోడల్ మరియు కేజీబీవీ పాఠశాలలో జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి చంద్రశేఖర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు మరియు ప్రజలు ఈ సీజన్లో ముఖ్యంగా దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ , మెదడువాపు జ్వరాలు సంభవిస్తాయని, దీని నివారణగాను ప్రభుత్వ రెసిడెన్షియల్ ఏపీ మోడల్ మరియు కేజీబీవీ పాఠశాలల్లో లో దోమల నివారణకు ఆల్ఫా సైపర్ మిథనిన్ మందు పిచికారిచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కలుషితమైన నీరు ఆహారం తీసుకోవడం వల్ల డయేరియా అతిసార వ్యాధులు సోకే ప్రమాదం ఉందని , కావున దోమలు కొట్టకుండా దోమతెరలు వాడాలని ,ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటిస్తూ ఇండ్లలో మరియు ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా చూసు.కోవలెనని, కాచి చల్లార్చి వడబోసిన నీటిని త్రాగవలెనని, చేతులను తరచూ శుభ్రంగా ఉంచుకోలేనని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోడుమూరు వైద్యాధికారి డాక్టర్ మదన్ శేఖర్ , సబ్ యూనిట్ ఆఫీసర్ రంగస్వామి,కె నరసప్ప ఎం పి హెచ్ ఈ ఓ, కే కమాల్ సాహెబ్ హెల్త్ సూపర్వైజర్, గౌసియా బేగం ప్రిన్సిపల్ కేజీబీవీ పాఠశాల, ఆశాజ్యోతి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, పంచాయతీ సిబ్బంది ,ఆశా కార్యకర్తలు ,పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# పేకాట ఆడుతున్న 8మంది అరెస్ట్

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల మండలం తిమ్మనాయునిపేట గ్రామంలోని కుంట వద్ద బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న 8మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ. 12,430 రూపాయలు చేసి కేసు నమోదు చేసినట్లు సి.ఐ గోపీనాథ్ రెడ్డి తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలోని సంతోష్‌నగర్, సమతానగర్, గీతాముఖర్జీనగర్, బైరెడ్డి రైస్‌మిల్లు చుట్టూ పక్కల మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏపీఎస్పీడీసీఎల్ డీఈ వెంకటేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఆర్‌పేట, బాలాజీనగర్, సంకల్‌బాగ్, కొత్తపేటలో కూడా విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు. 11కెవి విద్యుత్ వైర్లు మార్పు చేస్తున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

**పాఠశాల అభివృద్ధికి తన వంతు**

# సహాయ సహకారాలు అందిస్తా : కలెక్టర్

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** గురుకుల పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారాలు అందిస్తానని జిల్లా కలెక్టర్ రంజిత్ భాష తెలిపారని కాల్వబుగ్గ ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు తెలిపారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థి అయిన జిల్లా కలెక్టర్ రంజిత్ భాషను పాఠశాల ప్రిన్సిపల్ వరప్రసాదరావు పూర్వ విద్యార్థులతో కలిసి పూల బొకేలతో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలకు అభివృద్ధికి ఎప్పుడూ ముందుంటానని అలాగే పూర్వ విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నాగ సుబ్బారాయుడు,జమ్మన్న అస్లాం మధు రాజశేఖర్ అమర్నాథ్ శ్యామ్. ఉపాధ్యాయులు తిమ్మయ్య కంప్యూటర్ ఆపరేటర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# తొమ్మిదికి చేరిన నామినేషన్లు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** కర్నూలు నగర పాలక సంస్థ స్థాయి సంఘం కమిటీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల సంఖ్య తొమ్మిదికి చేరింది. సోమవారం ఐదుమంది కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. 7వవార్డు కార్పొరేటర్ జుబేర్‌అహ్మద్, 10వవార్డు కార్పొరేటర్ షేక్‌యూనుస్‌బాష, 23వవార్డు కార్పొరేటర్ కటారి పల్లవి, 24వవార్డు కార్పొరేటర్ జక్కుల రమణమ్మ, 43వవార్డు కార్పొరేటర్ కె.మునెమ్మ తమ నామినేషన్ పత్రాలను అదనపు కమిషనర్ రామలింగేశ్వర్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, సెక్రటరీ నాగరాజు, క్లర్క్ జీఎంశ్రీకాంత్ పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి



ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్‌తో వెంకటపతి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రెండవ గిరిజన మండలంగా ప్రభుత్వంచే గుర్తింపు పొందిన తుగ్గలి మండలంలో గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్‌కు టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటపతి విన్నవించారు. సోమవారం విజయవాడలో శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా శాసనసభ ఆవరణలో ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్‌ను కలిసి గిరిజనుల అభివృద్ధికి చేపట్టాల్సిన విషయానలు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ మౌలిక వసతులు కల్పించడంతోపాటు గిరిజనులకు ఉపాధి కల్పించేందుకు అవసరమైన వాటిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# న్యాయం చేయమంటే నాపైనే చెంపదెబ్బలా

– ఓ గిరిజన బాధితుని ఆవేధన



గాయాలను చూపిస్తున్న పెద్ద బక్కన్న

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్:** న్యాయం చేయాలని పోలీసు స్టేషన్‌కు వెళ్తే అక్కడున్న ఓ పోలీసు ఉన్నతాధికారి తనపైనే చెంపలపై దాడి చేశాడని బాధితుడు పోలీసులను ప్రశ్నించాడు. సోమవారం బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పెద్ద గుమ్మడాపురం చెంచుగూడెంకు చెందిన భూమిని పెద్ద బక్కన్న శివమ్మల కుమార్తె 14 ఏళ్ల మైనర్ బాలిక అదే గూడెంకు చెందిన అయ్యలూరు వెంకటేశ్వర్లు నాగ లక్కమ్మ కుమారుడు అయ్యనేని రాముడు 21 తన కూతురుకు మాయమాటలు చెప్పి నమ్మించి ప్రేమ పేరుతో మోసం చేస్తున్నట్లు తెలిపాడు. వారిద్దరు రెండు రోజుల క్రితం ఇంట్లో నుంచి వెళ్లిపోయి ఓ గుడిలో దొంగపెళ్లి చేసుకున్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పెద్ద బక్కన్న, శివమ్మలు పోలీసు స్టేషన్‌కు వెళ్లి తన బిడ్డను రాముడు మోసం చేశాడని తమ బిడ్డను ఇంటికి పంపాలని పోలీసులకు విన్నవించినట్లు తెలిపారు. బిడ్డను తమతో ఇంటికి పంపించాలని కోరగా అక్కడున్న ఒక హెడ్ కానిస్టేబుల్ పెద్ద బక్కన్నపై చెంపపై చేయితో దాడి చేశాడన్నారు. తమ బిడ్డను దొంగచాటున తీసుకెళ్లి మైనర్ బాలికను మోసం చేసి తీసుకెళ్లిన రాముడుపై చర్యలు తీసుకోకుండా అందరి సమక్షంలోనే నాపైన చేయితో ఆ హెడ్ కానిస్టేబుల్ దాడి చేసినట్లు తెలిపారు. తలపై కూడా గుద్దాడని వాపోయారు. అనారోగ్యంతో ఉన్న తన భర్తపై పోలీసు అధికారి చేయి చేసుకోవడం ఏమిటని భార్య శివమ్మ ప్రశ్నించారు. న్యాయం చేయమని వెళ్తే మాపైనే దాడి చేస్తారా అని ప్రశ్నించారు. తనపై దాడి చేసిన హెడ్ కానిస్టేబుల్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నా మైనర్ బాలికను మోసం చేసి దొంగతనంగా పెళ్లి చేసుకున్న రాముడుపై చర్యలు తీసుకొని తన బిడ్డను తమకు అప్పగించాలని కోరారు.

బ్యాంక్ అకౌంట్‌లో

# రూ.4 లక్షల 50 వేలు డబ్బులు మాయం

- రైతులకు ఇవ్వవలసిన డబ్బులు అకౌంట్‌లో మాయం
- సైబర్ మోసంతో వ్యాపారి డబ్బులు స్వాహా



బాధితుడు దర్గయ్య

గడివేముల, మేజర్‌న్యూస్ : తనకు తెలియకుండానే బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు మాయమైపోవడంతో ఒక పోలీసులను ఆశ్రయించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గడివేముల మండలంలోని తిరుపాడు గ్రామానికి చెందిన దర్గయ్య స్వామి జొన్నల వ్యాపారం చేస్తుంటాడు. రైతుల వద్ద నుండి జొన్నలను కొనుగోలు చేసి పెద్ద వ్యాపారస్తులకు అమ్మేవాడు. రైతుల నుండి జొన్నలు కొనుగోలు చేసి వ్యాపారస్తులకు అమ్మగా వచ్చిన డబ్బులను యూనియన్ బ్యాంక్ అకౌంట్‌లో జమ చేసుకున్నాడు. ఈ నెల 18వ తేది సాయంత్రం సుమారు 4 గంటల 30 నిమిషాలకు దర్గా స్వామి మొబైల్‌కు ఓటీపీలు వచ్చాయి. కొత్త నెంబర్ నుంచి ఫోన్ చేసి గుర్తు తెలియని వ్యక్తులు మేము బ్యాంకు ఎంక్వయిరీ నుంచి మాట్లాడుతున్నామని మీ డిటైల్స్ ఇవ్వమని హిందీలో అడుగగా రాంగ్ నెంబర్ అని కాల్ కట్ చేశాడు. మరుసటి రోజు రైతులకు డబ్బులు ఇవ్వాలని ఫోన్ పే ఓపెన్ చేసి అమౌంట్ చూస్తే కేవలం 34 రూపాయలు మాత్రమే ఉన్నాయి. పోలూరు యూనియన్ బ్యాంకుకి వెళ్ళి స్టేట్‌మెంట్ తీసుకోగా 4,57,435 రూపాయల నగదు కుమార్, రాజ్, ఏక్సాంపుల్ పేర్లపై నగదు ఉపసంహరించబడింది. వెంటనే కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి కేసు నమోదు చేయించాడు. అలాగే సైబర్ ఎస్పీ నంద్యాల ఆఫీసులో కేసు నమోదు చేయించాడు. రైతులకు ఇవ్వవలసిన పెద్ద మొత్తం నగదు సైబర్ క్రైమ్ చేతులో దోపిడీకి గురి అవడంతో బాధితునికి తగిన న్యాయం చేయాలని కోరాడు.



బ్యాంక్ స్టేట్‌మెంట్



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు

## రవీంద్ర విద్యార్థుల ఎంపిక

కల్లూరు, మేజర్‌న్యూస్: కల్లూరు పరిధిలోని రవీంద్ర విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. కర్నూలు యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా పోటీల్లో రవీంద్ర విద్యార్థులు సాకేత్, మహమ్మద్‌సాద్, లిఖిత్, తనిష్‌లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం వైస్‌ఛైర్మన్ వంశీధర్ విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలి ఇన్‌చార్జి బబిత పాల్గొన్నారు.

మహిళల వసతి గృహాల్లో

## మెరుగైన సౌకర్యాలు: ఆర్‌యూ వీసీ



రికార్డులను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి వీసీ

కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: రాయలసీమ యూనివర్సిటీ ప్రాంగణంలోని మహిళల వసతి గృహాల్లో సౌకర్యాలను మెరుగుపరచాలని వర్సిటీ ఇన్‌చార్జి వైస్‌ఛాన్సలర్ ఆచార్య ఎన్‌టికె. నాయక్ సంబంధితాధికారులను ఆదేశించా రు. సోమవారం మహిళా వసతి గృహాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలల్లో నూతనంగా చేరుతున్న విద్యార్థినిలకు సరైన వసతులు కల్పించాలన్నారు. వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు అవసరమైన చోట్ల సివిల్, ఎలక్ట్రికల్ పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా తరగతులకు హాజరై నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించబోమన్నారు.

# నేటి నుంచి ఐదు రోజులపాటు ఆధార్ క్యాంపులు

-మండల ప్రజలు వినియోగించుకోవాలన్న ఎంపీడీవో విజయారావు



మాట్లాడుతున్న ఎంపీడీవో విజయారావు

బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ : నేటి నుండి ఐదు రోజుల పాటు మండలంలో మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు బండిఆత్మకూరు ఎంపీడీవో విజయరావు తెలిపారు. నేడు బండిఆత్మకురు జిల్లా పరిషత్ స్కూల్‌లో ఎర్రగుంట్ల, బండిఆత్మకూరు 1 అండ్ 2 శింగవరం సచివాలయ ప్రజలకు ఆధార్ సేవలు ఉంటాయన్నారు. రేపు పార్నపల్లి సచివాలయంలో ఏ.కోడూరు, బి.కోడూరు పార్నపల్లె సచివాలయ ప్రజలకు సేవలు అందిస్తామని గురువారం ఈర్నపాడు, కడమల కాల్వ సచివాలయ ప్రజలకు ఈర్నపాడు జిల్లా పరిషత్ స్కూల్ నందు శుక్రవారం సంతజూటూరు, పెద్దదేవళాపురం, భోజనం సచివాలయ ప్రజలు సంతజూటూరు హైస్కూల్ నందు శనివారం లింగాపురం, నారాయణాపురం, చిన్నదేవళాపురం సచివాలయ ప్రజలకు చిన్న దేవళాపురం సచివాలయంలో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని విద్యార్థులు, కొత్తగా ఆధార్ నమోదు చేసుకోనే పిల్లలు మరియు ఆధార్‌లో మార్పులు చేర్పులకు మండల ప్రజలు ఆధార్ క్యాంపులను వినియోగించుకోవా లని తెలిపారు. ఈ క్యాంపులో బండిఆత్మకూరు డిజిటల్ అసిస్టెంట్ మహబూబ్ బాష, సంతజూటూరు డిజిటల్ అసిస్టెంట్ శ్రీప్రియాంక నిర్వహిస్తారని సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి

– జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష



దివ్యాంగుడి సమస్యను తెలుసుకుంటున్న కలెక్టర్

కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచని వినతులను కలెక్టర్ పి.రంజిత్‌బాష, జేసీ నారపురెడ్డి మౌర్య స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్య పరిష్కార వేదికకు వస్తున్న వినతుల పరిష్కారానికే అధికారులు మొదటి ప్రాధాన్యత ఇస్తూ వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లో సమస్యలను పెండింగ్ ఉండకుండా పూర్తి చేయాలన్నారు. వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల జిల్లా అధికారులకు అందజేస్తూ దరఖాస్తును పరిశీలించి అర్జీదారునికి సంతృప్తి ఇచ్చేలా పరిష్కారం ఇవ్వాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత దరఖాస్తులకు తగిన పరిష్కారం చూపాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, తహసీల్దార్లను ఆదేశించారు. కోడుమూరు మండలం చనుగొండ్ల గ్రామానికి చెందిన గోరంట్ల ఓ దివ్యాంగుడు వీల్‌చైర్‌లో ప్రజా సమస్య పరిష్కార వేదికకు రాగా జిల్లా కలెక్టర్ అతని దగ్గరకు వెళ్లి సమస్య గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో మధుసూదన్‌రావు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో

# తెలుగుదేశం జెండా ఎగుర వేయాలి

- ప్రతి నాయకునికి, కార్యకర్తకు అండగా ఉంటాం

నంద్యాలఅర్బన్, మేజర్‌న్యూస్: నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలంలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన టీడీపీ ఇంచార్జీ, గ్రామ లీడర్లు, నాయకుల సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథులుగా నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండీ ఫయాజ్‌లు పాల్గొన్నారు. వీరికి గోస్పాడు మండలం లీడర్లు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్ఎండీ ఫిరోజ్ మాట్లాడుతూ గోస్పాడు మండలాన్ని ముందు నాకు కేటాయించడం జరిగిందని అప్పటి నుండి ప్రతి గ్రామం తిరుగుతూ ప్రతి నాయకుడిని ఆప్యాయంగా పలకరిస్తూ తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరడం జరిగిందన్నారు. అలాగే నాయకులు కూడా తెలుగుదేశం పార్టీకి ఓటువేసి ఎన్ఎండీ ఫరూక్‌ను నంద్యాల ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. అలాగే గ్రామ సమస్యలు ఏమున్నా కూడా నేరుగా తెలియజేయవచ్చనేని లేకుండా ఆ గ్రామ లీడర్ల ద్వారా తెలియజేయాలన్నారు. ఏ కార్యకర్త అధైర్య పడాల్సిన అవసరం లేదని ప్రతి కార్యకర్తకి సుముచిత స్థానం కల్పిస్తామని వారి సమస్యలు పరిష్కరిస్తామని హామినిచ్చారు. అనంతరం టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండీ ఫయాజ్ మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్ఎండీ ఫరూక్‌ను గెలిపించినందుకుక ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాము న్నారు. ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యకర్తల పార్టీ తెలుగుదేశం పార్టీ అని గోస్పాడు మండల నాయకులు పాల్గొని బలోపేతం చేసి స్థానిక సంసస్థల ఎన్నికలలో తమ సత్తా ఏందో చూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి, దూదేకుల మనోజ్, వెంకటయ్య, తులసిరెడ్డి, ఒంటలగల భాస్కర్ రెడ్డి, బాలీశ్వర్ రెడ్డి, ఓబుళరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, బోయ సుధాకర్, వేమరెడ్డి, గౌటికె భూపాల్, సుబ్బయ్య, రామకృష్ణారెడ్డి, రామేశ్వర్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, రాముడు, గోవింద్ రెడ్డి, గోస్పాడు మండలం టీడీపీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఫయాజ్



సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

# గత పాలకుల నిర్లక్ష్యంతో అధ్వాన్నంగా వార్డులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని పలు వార్డులు గత పాలకుల నిర్లక్ష్యంతో అధ్వాన్నంగా మారాయని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. సోమవారం పట్టణంలోని 37వ వార్డు నందమూరినగర్‌లో ఆయన పర్యటించి పలు సమస్యలను ప్రజల నుంచి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో రోడ్లు సరిగ్గా లేవని కాలువలు లేకపోవడంతో మురికినీళ్లు రోడ్డుపై ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని అలాగే వీధి దీపాలు లేకపోవడంతో విష సర్పాలు తిరుగుతున్నాయని తెలుపడంతో వెంటనే అక్కడ ఉన్న అధికారులకు ఆ విషయాలను తెలియజేసి పరిష్కరించాలని కోరారు. ఇక్కడ ఖాళీగా ఉన్న స్థలాలను కొందరు నాయకులు కబ్జా చేశారని తెలియడంతో వాటిపై కూడా త్వరలో విచారణ జరిపిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మామిడి ఉషారాణి,


37వ వార్డులో అధ్వాన్నంగా ఉన్న రోడ్డును పరిశీలిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

మామిడి నాగరాజు, నారాయణ, షబ్బీర్, కలీల్, నీలిమ, జ్యోతి, ఉమాకాంత్, తాటికొండ బుగ్గరాముడు, దేరెడ్డి శివనాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న ఉశేని, సూరి, మహేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ దౌర్జన్యాలను, దాడులను అరికట్టాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఏవీఆర్ ప్రసాద్, నాగేశ్వరరావు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వైసీపీ నాయకులు చేస్తన్న దైర్జన్యాలను దాడులను అరికట్టాలని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ నాగేశ్వరరావు యాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏవీ ప్రసాద్‌లు తెలిపారు. సోమవారం పట్టణంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చి 40రోజులు అయిందని 40రోజులకే నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తుంటే ఈ జగన్ చూసి ఓర్వలేక రాష్ట్రంలో అలజడి సృష్టించి చంద్రబాబు నాయుడుకు చెడ్డపేరు లేవాలన్న ఉద్దేశంతో దయ్యాలు వేదాలు వల్లించినట్లు వాళ్ళ పార్టీకి సంబంధించిన వాళ్లే దాడులు చేసుకుంటూ తెలుగుదేశం పార్టీపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఏపీలో కొట్లాడమంటే ఢిల్లీలో కొట్లాడతా అంటూ అసెంబ్లీకి రాకుండా తప్పించుకోవడానికి పిరికిపందలు అసెంబ్లీ నుంచి పారిపోతున్నాడని, మదనపల్లిలో కూడా ఆర్డీవో కార్యాలయంలో రికార్డులను శాల్లు చేసిన స్కాములు బయటపడతాయని ఉద్దేశంతో వైసీపీకి చెందిన కొందరు కార్యాలయాన్ని అగ్నికి ఆహుతి చేశారన్నారు. చంద్ర బాబు అహర్నిశలు కష్టపడుతుంటే జగన్మోహన్‌రెడ్డి పక్కదారి పట్టించడానికి కుట్రలు పన్నుతున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఎన్ని కుట్రలు కుతంత్రాలు పడిన చంద్రబాబు నాయుడును ఏమీ చేసుకోలేరన్నారు. దేశ ప్రపంచదేశాలు కూడా ఆంధ్ర వైపు చూస్తున్నారని పెట్టుబడిదారులు వరదలా ముందుకు వస్తున్నారన్నారు. నాయకులపై అవాకులు చెవాకులు చేస్తే ఖబడ్దార్ అన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి గోవిందనాయుడు, డోన్ టీడీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులు, ప్యాపిలి సుబ్బయ్యలు పాల్గొన్నారు.

# క్రీడాభివృద్ధికి సౌకర్యాలు కల్పించండి : ఎమ్మెల్యే పార్థసారధి


క్రీడాశాఖ కార్యదర్శి వినయ్ చంద్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ఆదోని నియోజకవర్గంలో ఇండోర్, అవుట్ స్టేడియంలు, ప్లే గ్రౌండులు ప్రేక్షకులకు కూర్చోవడానికి సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి యువత, క్రీడా శాఖ కార్యదర్శి వినయ్ చంద్‌ని సోమవారం సెక్రటేరియట్లో కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బ్యాడ్మింటన్ కోర్టుల కోసం అధిక నాణ్యత గత మలేషియన్ వుడ్ ఫ్లోరింగ్‌తోసహా సమగ్ర క్రీడా సౌకర్యాలను సమకూర్చాలని కోరారు. లైటింగ్, టర్బో ఫ్యాన్లు, క్రికెట్ పిచ్,గడ్డి, ఫెన్సింగ్, ఫుట్‌బాల్, టెన్నిస్, షటిల్, క్రికెట్ అథ్లెటిక్స్ గ్రౌండులకు అవసరమైన పరికరాలు కూడ సమకూర్చాలన్నారు. నెట్‌లు, గోల్‌పోస్టులు, ట్రాక్ లైన్లు, ఫుట్‌బాల్, టెన్నిస్, బ్యాడ్మింటన్, క్రికెట్ మరియు అథ్లెటిక్స్ కోసం అవసరమైన ఇతర పరికరాలతోట సహా సమగ్ర సౌకర్యాలు సమకూర్చరన్నారు. దీని వలన యువత, క్రీడా ఔత్సాహికులకు చేకూరుతుందన్నారు.

# అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి : సబ్ కలెక్టర్

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పేర్కొన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని డివిజన్ నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను సబ్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీతగడువులోగా పరిష్కరించాలన్నారు. ఈ మేరకు అధికారులందరూ సిరియస్ తీసుకొని గత స్పందన లాగిన్ ఐడిలతోనే ఈ ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలను నేరుగా పర్యవేక్షణ చేసే అవకాశం కూడా ఉందన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏలోని దరఖాస్తులు వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. మా కాలనీలో విద్యుత్ తీగలు ఉన్న ప్రాంతాల్లో చెట్టు కొమ్మలు తగిలి షాక్ సర్క్యూట్ అవుతున్నది. చెట్టుకొమ్మలను తొలగించి ప్రమాదాలు జరగకుండా చేయాలని పట్టణంలోని కార్వన్ పేటకు చెందిన నరసింహులు అర్జీ సమర్పించారు. మండిగిరి గ్రామానికి చెందిన సర్వే నెం.619డిలో 0.25 సర్వే నెం. 639లో 0.70 భూమి మొత్తం 0.95 ఎకరాల భూమి ఉన్నది. సదరు భూమిని


అర్జీలను స్వీకరిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

ఆన్‌లైన్‌లో నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరారు. కల్లుబావి గ్రామానికి చెందిన జయమ్మకు సంబంధించి సర్వే నెం.235లో 3.36 ఎకరాలు సర్వే నెం.239బిలో 0.30 విస్తీర్ణ భూమి, 230ఏలో 0.11 భూమి మొత్తం 3.77 ఎకరాల భూమి ఆన్‌లైన్ వేరే వారి పేరు నమోదైంది. ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి శేషయ్య, డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, డిఎల్‌పిఓ నూర్జాహాన్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ సత్యవతి, డిఎల్‌డిఓ నూర్జాహన్, గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రవి కుమార్, ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రవి కుమార్, ఆర్టీఓ నాగేంద్ర, ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఆర్టీసి డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, ఉప తహశీల్దార్ వలి బాష, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న గవర్నర్

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించడానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర మంత్రి వర్యులు బి.సి జనార్ధన్ రెడ్డి, సహచర రాష్ట్ర మంత్రులు, శాసన సభ్యులు , శాసన మండలి సభ్యులు వారికి స్వాగతం పలికారు.


అసెంబ్లీలో పాల్గొన్న గవర్నర్

# మంత్రులను కలిసిన ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి


మంత్రులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి అచ్చెంనాయుడు, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్‌లను కలిసి తమ నియోజకవర్గంలోని సమస్యలను వివరించారు. అమరావతిలో ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంత్రులను ఆమె కలిశారు.

# ఫ్లోరోసిస్ బాధితులకు చేయూత

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** పరకాల మండల పరిధిలోని. హెచ్ కొట్టాల గ్రామంలో ఫ్లోరోసిస్ వ్యాధితో బాధపడుతున్న బాధితులకు 9 లంబార్ బెల్స్ మరియు ఐదు చేయూత కర్రలు ఎంపీడీవో మల్లేశ్వరి టిడిపి నాయకులు పెద్ద స్వామి చేతుల మీదుగా సోమవారం ఇవ్వడం జరిగిందని ఎంపీహెచ్ఇఓ విలియం రాబర్ట్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రాగినీటిలో ఫ్లోరైడ్ శాతం 1.5 పిపిఎం లీటర్ కంటే అధికంగా ఉంటే ఫ్లోరోసిస్ వ్యాధికి గురవుతారని ఈ వ్యాధి వలన దంతాలు మరియు ఎముకలు బలహీనంగా తయారవుతాయని తెలిపారు. ఈ వ్యాధి నివారణకు కాల్షియం విటమిన్ సి మరియు ఐరన్ అధికంగా ఉండే ఆకుకూరలు మరియు పండ్లు తినాలని సూచించారు అది బారిన పడకుండా ఉండడానికి గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వాతి పంచాయతీ సెక్రెటరీ మద్దిలేటి ఇంజనీరింగ్ అసిస్టెంట్ సలీం భాష మరియు ఆశ వర్కర్ గుండమ్మ ప్రజలు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షా సప్తాహ్



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షా సప్తహ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రాణేష్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం 2020 జూన్ నెల 22వ తేదీన ప్రవేశపెట్టిన కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు వారం రోజుల పాటు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి సంబంధించిన అంశాల ప్రణాళికలో ఉపాధ్యాయులు స్థానిక వనరులతో బోధన అభ్యసన సామాగ్రి తయారు చేసి ప్రదర్శించారని జాతీయ నూతన విద్యా విధానం ప్రవేశపెట్టిన తర్వాత పరివర్తనాత్మక సంస్కరణలపై దేశవ్యాప్తంగా విద్యాభివృద్ధి చేయడంలో నిబద్ధతను తెలియజేయడం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

### సేవ్ డెమోక్రసి అంటూ

# ప్లకార్డులు చేతపట్టిన వైసిపి ఎంఎల్ఏలు

**టిడిపి దౌర్జన్యాలపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన వైసిపి అధినేత వైఎస్ జగన్, ఎంఎల్ఏ విరుపాక్షిలు**

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లో దౌర్జన్యాలు,దాడులు ఎక్కువయ్యాయని అందుకే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని గవర్నర్‌కు విన్నవించడానికి వెళ్తున్న వైసిపి ఎంఎల్ఏలను పోలీసులు అడ్డుకొని దౌర్జన్యంగా ప్లకార్డులు చింపివేస్తున్నారని ఈ అధికారం ఎల్లవేలలా ఉండదని ఆలూరు ఎంఎల్ఏ విరుపాక్షి అన్నారు.సోమవారం వెలగపూడిలోని అసెంబ్లీ ముందు వారు వైసిపి అధినేత జగనన్నతో కలిసినల్ల కండువాలు ధరించి, ప్లకార్డులు చేతపట్టి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పోలీసులపై వైసిపి ఎంఎల్ఏలు అగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉన్నది అధికార పార్టీకి కొమ్ముకాయడానికి కాదని ప్రజలను న్యాయాన్ని రక్షించడానికి అన్నారు.ఎంఎల్ఏలు,ఎంఎల్సిల చేతుల్లో పేపర్లను లాక్కోవడం చట్ట విరుద్ధం అని అన్నారు.అనంతరం వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితో ప్రకత్యేకంగా భేటి అయి ఆలూరు సమస్యలపై వారికి విన్నవించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.


జగనన్నతో కలిసి అసెంబ్లీకి వెళ్తున్న ఎంఎల్ ఏ విరుపాక్షి

# ప్రారంభానికి నోచుకోని రైతు భరోసా కేంద్రం



ప్రారంభానికి నోచుకోని రైతు భరోసా కేంద్రం

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమం కోసం గత ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసింది. ప్రతి రైతు భరోసా కేంద్రానికి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను నియామకం చేసింది. గ్రామీణ ప్రాంతాల రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల కోసం మండల కేంద్రాలకు వచ్చి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతి గ్రామంలో రైతులకు చెరువుగా అందుబాటులో ఉండాలని ఉద్దేశ్యంతో ప్రతి పంచాయతీలో గత ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. రైతు భరోసా కేంద్రం నుండి రైతులకు సబ్సిడీ విత్తనాలు ఎరువులు, పురుగుల మందులు ఈక్రాప్ బుకింగ్, పంట నష్ట పరిహారం క్రాఫ్ ఇన్సూరెన్స్, రైతులకు సంబంధించిన వ్యవసాయ ఉత్పత్తులు రైతు భరోసా కేంద్రాల్లో నిల్వ ఉంచి రైతులకు అందజేస్తుంది. అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్ విఓఏలు రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ, పంట పొలాలను సందర్శిస్తూ, పంట సమయంలో సలహాలు, సూచనలు ఇస్తూ, రైతులకు అందుబాటులో ఉండి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పథకాలను రైతులకు రైతు భరోసా కేంద్రాల నుండి అందజేయడమే ముఖ్య ఉద్దేశ్యం. స్థానిక పట్టణంలో 6వ సచివాలయం వద్ద గత ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రం నిర్మాణం కోసం దాదాపుగా రూ.25లక్షల వ్యయంతో పూర్తి చేశారు. పూర్తయిన రైతు భరోసా కేంద్రం ఇంతవరకు ప్రారంభానికి నోచుకోలేదని రైతులు వాపోతున్నారు. రైతులకు ఉపయోగపడాల్సిన రైతు భరోసా కేంద్రం ప్రారంభానికి నోచుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యమా, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా అని స్థానిక రైతులు, పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

**రైతుభరోసా కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి :** రైతు భరోసా కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు భరోసా నిర్మాణం కోసం ప్రభుత్వం దాదాపుగా రూ.25లక్షలు ఖర్చుచేసి పూర్తి చేసిన ఇప్పటి వరకు ప్రారంభానికి నోచుకోలేదని వాపోయారు. కేవలం అధికారుల నిర్లక్ష్యమే కారణమన్నారు. రైతులకు ఉపయోగపడాల్సిన రైతు భరోసా కేంద్రం నిరూపయోగంగా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ప్రారంభించాలని, లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# హాస్టల్ భవనాన్ని పునఃప్రారంభించాలి

**దేవనకొండ ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన దేవనకొండ నందు హాస్టల్ భవనాన్ని పునఃప్రారంభించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్ డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక బస్టాండ్ నందు పత్తికొండ రహదారిలో విధ్యాచ్థులతో కలిసి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 44 గ్రామాల విద్యార్థులు విధ్యను అభ్యసిస్తున్నారని కానీ మండలం కేంధ్రంలో బాలుర వసతి గృహం లేకపోవడం సిగ్గుచేటన్నారు.గతంలో ఉన్నటువంటి భవనాన్ని కనుమరుగు చేసిన అధికారులు విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించకుండా నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్నారని మండి పడ్డారు.ఇప్పటికైనా విద్యార్థులకు మండల కేంద్రంలో బిసి బాలుర వసతి గృహాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని లేకపోతే రానున్న రోజుల్లో విద్యార్థులతో కలిసి జిల్లా కేంధ్రంలో ఉధ్యమాలు చేపడతామని హెచ్చరించారు. మండల అధ్యక్షులు మధు,నాయకులు మనోజ్,సురేంధ్ర, అరవింద్, మహేశ్ రాము తదితరులు పాల్గొన్నారు.




ధర్నా చేస్తున్న విధ్యార్థులు

# మధుమణి ఆసుపత్రి సేవలు అభినందనీయం

**మాజీ ఎంఎల్ఎ కాటసాని రాంభూపాల్ రెడ్డి.**

**ఉచిత శస్త్ర చికిత్సల శిబిరాన్ని సందర్శించిన కాటసాని సోదరులు.**



పంపిణీ చేస్తున్న కాటసాని రాంభూపాల్ రెడ్డి కాటసాని రామిరెడ్డి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** మధుమణి ఆసుపత్రి సేవలు అభినందనీయమని మాజీ ఎంఎల్ఎ కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. మధుమణి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 34వ ఉచిత శస్త్ర చికిత్సల వైద్య శిబిరాన్ని మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కాటసాని రామిరెడ్డి సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డాక్టర్ మధుసూదన్‌రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం 110 మంది రోగులకు ఉచిత శస్త్ర చికిత్సలు ఈ వారం అంతా నిర్వహిస్తున్నామని, తనతో పాటు దేశంలో నిష్ణాత్తులైన మరి కొంతమంది చెవి ముక్కు గొంతు వైద్యులను కూడా ఈ శిబిరంలో ఆపరేషన్లు నిర్వహించడానికి ఆహ్వానించామన్నారు.ఈశిబిరాన్ని మధుమణి చారిటబుల్‌సొసైటీతరపున ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ మధుమణి కుటుంబంతో తమకు అనేక దశాబ్దాల సుదీర్ఘ అనుబంధం ఉందని, మధుమణి ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ మధుసూదన్‌రావు, డాక్టర్ నాగమణి, వారి కుమారుడు చెవి ముక్కు గొంతు నిపుణులు డాక్టర్ మణిదీప్, కుమార్తె డాక్టర్ మధుప్రీతి, కోడలు సింధు ,అల్లుడు ప్రణీత్‌లు 34వ సంవత్సరం వరుసగా ఇంత భారీ శస్త్ర చికిత్సల శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైద్య సేవలే కాకుండా వడ్డీ లేని విద్యా రుణాలు ఇవ్వడం ద్వారా పేద విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని అదేవిధంగా నంద్యాలలో స్మశాన వాటికను స్వర్గ ధామంగా మార్చడంలో కీలక పాత్ర పోషించడం ప్రశంసనీయమన్నారు. డాక్టర్ మధుసూదనరావుతో పాటు వారి కుమారుడు డాక్టర్ మణిదీప్ కూడా చెవి ముక్కు గొంతుచికిత్సల నిపుణులుగా నిష్ణాతులు కావడం హర్షనీయమన్నారు.డాక్టర్ మధుసూ దనరావు తల్లిదండ్రులు చిత్తలూరి వెంకటశెట్టి, చిత్తలూరి పుల్లమ్మల జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ శిబిరంలో వారి చిత్రపటానికి పూల మాలవేసి కాటసాని సోదరులు నివాళులర్పించారు. వినికిడి లోపం ఉన్న కొందరికి ఖరీదైన వినికిడి యంత్రాలు మధుమణి చారిటబుల్ సొసైటీ తరఫున కాటసాని సోదరులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కాటసాని రామిరెడ్డిలను మధుమణి ఆసుపత్రి తరఫున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ, నంద్యాల సీనియర్ వైద్యులు డాక్టర్ గెలివి సహదేవుడు, మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ రెడ్డి, పారిశ్రామికవేత్త బొగ్గరపు నాగరాజు, డాక్టర్ నాగమణి, డాక్టర్ మణిదీప్, డాక్టర్ మధుప్రీతి, ప్రణీత్, సింధు , శిబిరంలో చికిత్సలు పొందడానికి వచ్చిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**

ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణి చేయాలని ఫఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ ఏఐఎస్ఎఫ్ మండల కార్యాదర్శి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం వారు మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులు చదువుకు నానా ఇబ్బందులు పడుతున్నారని వారు చెప్పారు.ఆదేవిధంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పునః అమూలు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చిత్త శుద్ది వహించి పాఠ్యపుస్తాకాలను అందించి విద్యాభివృద్దికి తోడ్పడాలని వారు కోరారు.ఈ కార్యాక్రమంలో నాయకులు రాజేశ్,మల్లయ్య,రాజు,అజయ్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్యాపిలి పిహెచ్‌సి వైద్యాధికారిణీ డాక్టర్ వాణిశ్రీ**



వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న డాక్టర్ వాణిశ్రీ

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** వర్షాకాలం కావడంతో వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు వ్యాపించేందుకు అస్కారం ఉందని, ప్రజలను వ్యాధులను కాపాడుకునేందుకు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్యాపిలి పిహెచ్‌సి వైద్యాధికారిణీ డాక్టర్ వాణిశ్రీ పేర్కొన్నారు. సోమవారం స్థానిక పిహెచ్‌సి నందు ఎల్ఎంఎల్‌హెచ్‌పి, ఏఎనం, వైద్య సిబ్బందికి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య కార్యక్రమాలను ఫీల్డ్‌లో సక్రమంగా చేయాలని, తల్లి బిడ్డ సేవలను అందించి ఆర్‌సిహెచ్ పోర్టల్ నందు అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయకుమారి, హెల్త్ ఎడ్యుకేటర్ రాఘవేంద్రగౌడ్, గంగాదేవి, స్టాఫ్‌నర్స్ రోజా, ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శానిటరీ ఇన్స్‌పెక్టర్ మద్రిస్వామి పేర్కొన్నారు. సోమవారం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎస్.వి. సుబ్బారెడ్డి కాలనీలో నివారణ చర్యలు పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించి పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలం రావడంతో కాలనీలలో బురదనీరు చేరి దోమలు, ఈగలు ఎక్కువ అవుతున్నాయన్నారు. దోమలు, ఈగల వలన వ్యాధులు మలేరియా, డయారియా జ్వరాలు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, కావున ప్రజలు చుట్టు ప్రక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. కాలనీలో కార్మికులకు ఎప్పటికప్పుడు కాల్వలు పూడిక తీత, శుభ్రం చేయిస్తూ, నివారణ చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేస్త్రీ కొమ్ము రామాంజనేయులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# మాలపల్లెలో ఆకస్మీకంగా తహశీల్దార్ ఆర్.ఓ ప్లాంట్ సీజ్

**మంత్రాలయంరూరల్,మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని మాలపల్లె గ్రామానికి చెందిన రసూల్‌కు చెందిన ఆర్.ఓ ప్లాంట్ ద్వారా కలుషిత నీరు సర ఫరా అవుతున్నట్లు నిరూపణ అయినందున ఆర్.ఓ ప్లాంట్‌ను తహశీల్దార్ శ్రీధర్ మూర్తి సీజ్ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, ఆర్.ఓ ప్లాంట్ ద్వారా సరఫరా అవుతున్న నీటిని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులువాటర్ బయోలాజికల్ టెస్టు నిర్వహంచడంతో ఈ నీరు కలుషితమైందని నిర్ధారణ అయినట్లు నివేదిక ఇచ్చారు. మంత్రాలయంమండలంలో 20 సచివాలయాల పరిధిలో మొత్తం 26 వాటర్ ప్లాంట్లు ఉన్నాయని తెలిపారు. వీటి ద్వారా సరఫరా అవుతున్న నీటిని కూడ టెస్టింగ్ ల్యాబ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. వీటిని సరఫరా అయ్యే నీరు కలుషితమైనదిగా తేలినట్లయితే వాటిపై కూడ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ శ్రీనివాస్‌రెడ్డి, ఎఈ వేదస్వరూప, ఈఓఆర్‌డి ప్రభావతి, విఆర్ఓ రాజు, పంచాయతీ సెక్రటరీ స్వామినాథ్, విఆర్ఓ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

**– జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ**



సమావేశంలో మాట్లాడుతున్న మురళీకృష్ణ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్:** క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ కార్యకలాపాలపై కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో అమలు చేస్తున్న ప్రకృతి కార్యకలాపాలు వాటి అమలు పనితీరు మురళీకృష్ణ సమీక్ష నిర్వహించారు. రైతులకు నిరంతర ఆదాయం కలిగే పద్ధతులపై సూచనలు అందజేశారు. అదే విధంగా జిల్లాలో సాగు చేస్తున్న ప్రధాన పంటలలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంభించే విధంగా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. అధిక సంఖ్యలో రైతులను ప్రకృతి వ్యవసాయంపై చైతన్య పరచాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగుచేసే పంటలకు బహిరంగ మార్కెట్‌లో అధిక ధరతో వినియోగదారులు కొనుగోలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్వీపర్స్‌కు వేతనాలను పెంచాలి

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్స్‌కు పనికి తగ్గ వేతనం కల్పించాలని ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు,సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజులు పేర్కొన్నారు. సోమవారం సుదీర్ఘ 30 ఏళ్లపాటు మున్సిపాలిటీ ప్రాథమిక పాఠశాలలో వంశపారంపరంగా స్వీపర్, ఆయాలుగా విధులు నిర్వహిస్తున్నారని ప్రభుత్వం ఇచ్చే రూ.4వేలతో పూట గడవడం కష్టతరమైందని పనికితగ్గ వేతనం రూ.12వేలు ఇవ్వాలని కోరారు.గతంలో పాఠశాలలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వలేమని మండల విద్యాశాఖ అధికారి మున్సిపాలిటీ కార్మికులను ఇబ్బందిపెడితే ఏఐటీయుసీ నాయకత్వంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి మున్సిపల్ కౌన్సిల్ ద్వారానే జీతాలు చెల్లించేవిధంగా మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం చేయించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసర ధరలను దృష్టిలో ఉంచుకొని పాఠశాలలో స్వీపర్స్‌కు ఇచ్చే వేతనం రూ.4వేలు సరిపోవడం లేదని పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రూ.12వేలు వేతనాన్ని ప్రభుత్వం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 5నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను ఖాతాలో జమ చేయాలని, నెల నెల వేతనాలు సక్రమంగా జమ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మున్సిపల్ కమీషనర్‌కు వారు వినతిపత్రం సమర్పించారు.

## కుష్టు రహిత సమాజమే లక్ష్యం- అడిషనల్ డిఎంహెచ్ఓ



రికార్డులను పరిశీలిస్తున్న అడిషనల్ డిఎంహెచ్ఓ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధి రహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటోందని జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి శారదా బాయి తెలిపారు.సోమవారం చాగలమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించి కుష్టు సర్వే గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రోగులను గుర్తించి సకాలంలో మందులు అందించి వ్యాధిని అరికట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అనుమానితులను గుర్తించేందుకు ఈ నెల 18 నుంచి ఆగస్టు 2 వరకు ఇంటింటి సర్వే చేయనున్నామన్నారు. వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించేందుకు ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పరీక్షించేలా ప్రణాళిక రూపొందించారు. కుష్టు వ్యాధిని వందశాత అరికట్టడంలో భాగంగా అనుమానితులను గుర్తించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని ఆరోగ్యకేంద్రాల పరిధిలో 1610 మంది ఆశా కార్యకర్తలతో ఇంటింటి సర్వే చేపట్టామన్నారు. ఇప్పటి వరకూ జిల్లా వ్యాప్తంగా 2290 మంది అనుమానితులను గుర్తించామని అందులో ఇప్పటి వరకు 53 మందికి వ్యాధి నిర్ధారణ అయ్యిందన్నారు. కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఇమ్రాన్,సిహెచ్ఓ రమణమ్మ,హెల్త్ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సూపర్వైజర్ రాంలింగారెడ్డి పాల్గొన్నారు.

## పురుగు మందు ప్రభావంతో 20 మంది కూలీలకు అస్వస్థత

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** మండలంలోని ఎస్ .లింగం దిన్నె గ్రామానికి పొలం పనుల కోసం వెళ్లిన ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన 20 మంది కూలీలు సోమవారం పురుగుమందుల ప్రభావంతో అస్వస్థతకు గురయ్యారు. మొక్కజొన్న పంటకు గుళికలు వేసిన కూలీలు అనంతరం భోజనం చేశారు.తధానంతరం ఒక్కసారిగా వాంతులు చేసుకుంటూ కిందకు పడిపోవడంతో వారిని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పట్టణంలోని ఆచారి కాలానికి చెందిన కూలీలుగా గుర్తించారు.పురుగుమందు ప్రభావంతో ఈశ్వరమ్మ, లక్ష్మీదేవి, నాగేశ్వరమ్మ, ఉమాదేవి, బాబులమ్మ, నాగేంద్రమ్మలు తీవ్ర అస్వస్థకు గురి కావడంతో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన 14 మంది కోలుకుంటున్నారు.

## విద్యా రంగ సమస్యలపై వీసీకి వినతి



వీసీ నాయక్ కు గ్రీటింగ్స్ తెలుపుతున్న విద్యార్థి జేఏసీ కన్వీనర్ శ్రీనివాసులు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** రాయలసీమ విశ్వ విద్యాలయం నూతన ఇంచార్జ్ వీసీగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ ఎన్టీ నాయక్ ను సోమవారం ఆదోని విద్యార్థి జేఏసీ కన్వీనర్ శ్రీనివాసులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదోనిలో నెలకొన్న పలు విద్యారంగ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆదోని పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని వీసీని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విశ్వ విద్యాలయంలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ అయ్యేలా చూడాలని విన్నవించారు. అదేవిధంగా నూతన కోర్సులు తీసుకొచ్చి, విశ్వ విద్యాలయ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించేందుకు కృషి చేయాలని నూతన ఇంచార్జ్ వీసీకి ఆదోని విద్యార్థి జేఏసీ కన్వీనర్ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

## లారీ అసోషియేషన్ సమస్యలను పరిష్కరిస్తా..



టిడిపి నాయకులు భార్గవ రామ్ ను సన్మానిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** లారీ అసోషియేషన్ సమస్యలను పరిష్కరిస్తామని తాలూకా టిడిపి నాయకులు భార్గవ రామ్ హామీ ఇచ్చారు. సోమవారం ఆళ్లగడ్డ లారీ అసోసియేషన్ సభ్యు లు మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు.ఈసందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. ఇతర ప్రాంతాల నుండి ఎక్కువ లారీలు వస్తున్నాయ ని దీంతో మాకు ట్రాన్స్పోర్ట్ లేకపోవడంతో ఉపాధి కరువైందని న్యాయం చేయాలని భార్గవ రామ్ ను కోరారు. యూనియన్ ఏర్పాటు చేసుకొని రావాలని న్యాయం చేస్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు.

## తల్లికి వందనం పథకంపై నిర్ణయం ప్రకటించాలి

**కర్నూలు, మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన తల్లికి వందనం పథకంపై విధి విధినాలు వెంటనే ప్రకటించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్వి.కృష్ణారెడ్డి, ఎస్.రామక్రిష్ణ కోరారు. సోమవారం పీఆర్టీయూ కార్యాలయంలో వారు విలేఖరులతో మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే తల్లికి వందనం పథకం ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే వర్తింపజేయాలన్నారు. విద్యాశాఖ మంత్రి ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై చర్చించి ఉపాధ్యాయ, విద్యార్థుల అభివృద్ధి దిశగా ముందడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు బాబురావు, శ్రీనివాసరెడ్డి, లక్ష్మినారాయణ, సుదర్శన్, మణికుమార్, బుగ్గన్న పాల్గొన్నారు.

## గుక్కెడు మంచినీరైన ఇప్పించండి.. సారూ..!

ఆర్డబ్ల్యూఎస్ ఏఈని వేడుకుంటున్న చిన్నతుంబళం గ్రామస్తులు



**పెద్దకడబూరు మేజర్ న్యూస్ :** తమ గొంతులు తడపడానికి కాస్త తాగునీరైన ఇప్పించండి సారూ.. అంటూ సోమవారం పెద్దకడబూరు మండల పరిధిలోనే చిన్నతుంబళం గ్రామానికి చెందిన డీలర్ నరసింహులు,నాగప్ప,నరసప్ప,చంద్ర,హనుమంతు, కందనాతి చంద్ర, నాగరాజు, సుకూర్,హనుమంతు, మహాదేవ్,మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కుమారును వేడుకొన్నారు. అలాగే తమ గ్రామంలో సుమారుగా పదివేలకు పైగా జనాభా ఉందన్నారు.అయితే తమ గ్రామానికి పెద్దకడబూరు గ్రామం నుండి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ద్వారా సరఫరా కావాల్సిన తాగునీరు తమ గ్రామానికి సక్రమంగా సరఫరా కావడం లేదని దీంతో మినరల్ వాటర్ బిందె ధర 10 రూపాయల నుండి,15 రూపాయల వరకుచెల్లించి కొనుగోలు చేసుకుని తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం పరిచారు.అలాగే బాపురం గ్రామంలో,చిన్నతుంబలం గ్రామంలో నిర్మించిన ట్యాంకుల ద్వారా తాగునీరు అందడం లేదని వారు తెలిపారు. దీంతో చేతిపంపు బోర్లు పిడబ్ల్యూఎస్ స్కీం బోర్ల ద్వారా ఫ్లోరైడ్ నీటినే తాగడం వల్ల తమకు పంటి కీళ్ల వంటి జబ్బులు రావడం జరుగుతుందని ఆవేదన వెలబుచ్చారు.దీంతో మండల ఆర్డబ్ల్యూఎస్ ఎఈ. సాయికుమార్ వారికి సమాధానమిస్తూ మీ గ్రామానికి తాగునీరు సక్రమంగా అందించేందుకు తగు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

## ఈ స్టాంపులు అధిక ధరలకు విక్రయిస్తే ఫిర్యాదు చెయ్యండి



సబ్ రిజిస్టర్ అబ్దుల్ సత్తార్

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ సబ్ రిజిస్టర్ కార్యాలయపరిధిలోనీ ఈ స్టాంపులు అధిక ధరలకు అమ్ముతున్నారని తమ దృష్టికి వచ్చిందని సబ్ రిజిస్టర్ నాయబ్ అబ్దుల్సత్తార్ తెలిపారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ పరిధిలోని 12 లైసెన్స్ఈ స్టాంప్ విక్రయ దుకాణాలలో ఈ స్టాంపులను ఉన్న ధర కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని తమకు ఫిర్యాదులు వచ్చాయని ఫిర్యాది మేరకు పరిశీలించామన్నారు .కానీ ఎక్కడ ఎక్కువ ధరలకు విక్రయించడం లేదని తమ పరిశీలనలో వెల్లాడైందని ఆయన తెలిపారు. ఎవరైనా ఈ స్టాంపులను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లయితే తమ దృష్టికి తీసుకొని రావాలని లేదా జిల్లా ఈ స్టాంపు విక్రయ సంబంధించిన మేనేజర్ నర్సిరెడ్డి కి గాని తీసుకుని రావాలని ఆయన సూచించారు. వివాహ రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఎక్కువ సొమ్ము తీసుకుంటున్నారని ఫిర్యాదులను నమ్మవద్దని అన్ని చలానా రూపంలోనే జరుగుతున్నాయని ఎవరు ఎక్కువ అడిగే ప్రసక్తే లేదన్నారు. అలాగే సబ్ రిజిస్టర్ పరిధిలో క్రయవిక్రయాలకు సంబంధించి అధిక డబ్బులు ఎవరు వసూలు చేయడం లేదని అన్ని చలానా రూపంలోనే తీసుకుంటున్నామని ఆయన అన్నారు. మా కార్యాలయ అధికార సిబ్బంది పేరు చెప్పి ఎవరైనా అధిక మొత్తాన్ని అడిగితే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సబ్ రిజిస్టర్ నాయబ్ అబ్దుల్ సత్తార్ అన్నారు.

## అనుమతి లేని బయోమందులను అమ్మకాలు జరిపితే కఠినచర్యలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ అనుమతి లేని బయోమందులను అమ్మకాలు జరిపితే ఆ దుకాణాల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ, ఏవో హేమలత హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఫెస్టిసైడ్ షాపులను వారు ఆకస్మిక తనిఖీ చేశారు.బడేసావలిట్రేడర్స్, మల్లికార్జున స్వామి ట్రేడర్లతో పాటు మరి కొని షాపులను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు.పీసీ, జీ2, జీ3 సర్టిఫికేట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫెస్టిసైడ్ డీలర్లు తప్పని సరిగా అవ నమ్మకాలు జరిపే మందులకు సంబందించిన పీసీలను తమ దగ్గర ఉంచుకోవాలని సూచించారు. అలాగే స్టాక్ రిజిష్టర్ బోర్డును ప్రతి రోజు అప్డేట్ చేయాలని రైతులకు తప్పని సరిగా రషీదు ఇవ్వాలన్నారు. బయోమందులకు సంబందించిన జీ2, జీ3 సర్టిఫికేట్ ఉన్న మందులను మాత్రమే అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



గోనెగండ్లలో ఫెస్టిసైడ్ షాపులో రికార్డులను పరిశీలిస్తున్న ఏడీఏ, ఏవో

## వైసిపి నాయకుడు షేర్ ఖాన్ పటేల్ హౌస్ అరెస్టు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని మేకడోనా గ్రామానిక చెందిన మండల కోఆప్ షన్ సభ్యుడు. వైసిపి నాయకుడు షేర్ ఖాన్ పటేల్ను సోమవారం మంత్రాలయం ఎస్ఐ. పెద్ద కడుబూరు ఎస్ఐ మహేష్ కుమార్ హౌస్ అరెస్టు చేశారు. మేకడోనా గ్రామంలో కొడాపీర్లదేవుడిని పట్టే విషయంలో వైసిపి టిడిపి నాయకులు పీర్ల దేవుడి కి రాజకీయ రంగు పులిమి దంతో గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలగడం తో ముందు జాగ్రత్త చర్యలుగా వైసిపి నాయకుడుషేర్ ఖాన్ పటేల్ ను పోలీసులు హౌస్ అరెస్టు చేసినట్లు సమాచారం. అలాగే షేర్ ఖాన్ పటేల్ సోమవారం మేజర్ న్యూస్ రిపోర్టర్ తోమాట్లాడుతూ తనకుమారైకు అనారోగ్యం బాగలేక కర్నూలు ఆస్పత్రిలో చేర్చామని అయినా పోలీసులు అన్యాయంగా అరెస్టు హౌస్ అరెస్టు చేయడం దారుణమన్నారు. అంతేకాకుండా మా గ్రామంలో జరిగే కొడపీర్లపండగ విషయంలో నాకు ఏలాంటి సంబందం లేదని ఆయన అన్నారు.



## గృహనిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయండి

**ఉయ్యాలవాడమేజర్,న్యూస్ః** అనుమతి పొందిన గృహ నిర్మాణ లబ్దిదారులు గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ డి.ఈ నాగరాజు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపిడివొ రఘురామ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని త్రాగునీటి ట్యాంకులను 15రోజులకు ఒకసారి శుభ్రం చేయాలని ప్రతిరోజు ఫ్లోరినైజేషన్ చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేను నిర్వహించాలని ప్రతిరోజు పారిశుధ్యకార్యక్రమాలను నిర్వహించాలని పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. అలాగే వర్షాకాలం ప్రారంభం అయినందు వల్ల ప్రజలందరూ త్రాగునీటిని కాచి వడగొట్టి ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.వొ.ఆర్డీ మహేంద్ర నాథ్, ఎపివొ రవిప్రకాష్, హౌసింగ్ నరసింహ, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎ.ఈ ఫణీత్ క్రిష్ణ , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడివొ

సూర్య
మంగళవారం | 23 జులై 2024


హెచ్‌ఎల్‌సి కెనాల్‌కు నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

### తుంగభద్ర నుండి వంద క్యూసెక్కుల నీరు

# హెచ్‌ఎల్‌సికి విడుదల

- ప్రస్తుత డ్యామ్ నీటిమట్టం **85.992** టిఎంసిలు
- డ్యామ్‌కు ఇన్‌ఫ్లో **1,01,993** క్యూసెక్కులు

**ఆలూరు,మేజర్ న్యూస్:** కర్నాటక రాష్ట్రం హొస్పేట్ వద్ద నున్న తుంగభద్ర డ్యామ్ నుండి వంద క్యూసెక్కుల నీటిని టి.బి. బోర్డు అధికారులు హెచ్‌ఎల్‌సి కెనాల్‌కు విడుదల చేశారు.సోమవారం డ్యామ్‌లో పూర్థిస్థాయి నీటిమట్టం 105.788 టిఎంసిలకు గాను 85.992 టిఎంసిల నీరు చేరుకుంది.డ్యామ్ ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు డ్యామ్‌లోకి రోజుకు ఐదు నుండి పది టిఎంసిల వరదనీరు చేరుతుంది. డ్యామ్‌కు ఒకలక్ష 1,993 క్యూసెక్కుల వరద నీరు చేరుతుంది.అధికారులు ఎల్‌ఎల్‌సి,హెచ్‌ఎల్‌సి కెనాల్‌లకు తాగునీటి కోసం నీటిని వదిలారు.ఇలాగే వరదనీరు డ్యామ్‌కు చేరితే మరో మూడు రోజుల్లో డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుతుంది. అధికారులు ముందుగానే ఒకటో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.డ్యామ్‌కు ప్రమాద స్థాయిలో వరదనీరు చేరుతుండడంతో నదీతీర గ్రామాలలో ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు.డ్యామ్ పూర్థిస్థాయి నీటిమట్టానికి చేరువైతే తుంగభద్ర నదిలోకి వరదనీరును వదలాల్సి వస్తుంది.అందుకే ముందుగా ఆయా గ్రామాలలలో ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.కాని గత ఏడాది కంటే ఈ ఏడాది డ్యామ్‌లోకి వరదనీరు చేరడంతో రైతులు ఆనందం వెల్లబుచ్చుతున్నారు.

# జిల్లాలో భూ దందా మితిమీరిపోయింది

- సర్వేనెంబర్లు మార్చి అక్రమంగా భూ దందాలు
- టీడీపీ సీనియర్‌నాయకులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములు, పోరంబోకు భూములు, అన్ని రకా భూములపై అవకతవకలు జరిగాయని, ఈ విషయంపై ప్రభుత్వం పూర్తి విచారణ చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో, జిల్లాలో విలువైన భూములను సర్వే నెంబర్లు మార్చి వైసీపీ నాయకులు తమ వశం చేసుకున్నారన్నారు. వీరికి తహసీల్దార్లు, రిజిస్ట్రేషన్ అధికారులు సహకరించడం సిగ్గుచేటన్నారు. అనేక ప్రాంతాల్లో లేఅవుట్‌లు వేసి అమ్మి దోపిడీ చేశారన్నారు. గతంలో ఎమ్మెల్యేలు ప్రభుత్వ భూములు, అటవీ భూములు, ఎడబ్ల్యు భూముల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయన్నారు. జిల్లాలో లేఅవుట్ వేసిన ప్రతి భూమిపై విచారణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ దందాలో భాగస్వామ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. సీఎం చంద్రబాబు దీనిపై చొరవ చూపాలని కోరారు.


మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

### చట్టపరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు

# తక్షణమే పరిష్కారం

- ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** చట్టపరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ఫిర్యాదులు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని పోలీస్ అధికారులకు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి 115 ఫిర్యాదులను స్వీకరించారు. నలుమూలల నుంచి వచ్చిన సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. పరిష్కార వేదికలో సివిల్ తగాదాలు, కుటుంబ కలహాలు, అన్నదమ్ముల ఆస్తి పంపకాల్లో మనస్పర్థలు తదితర సమస్యలు వచ్చాయి. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర, తాలుకా ఇన్‌స్పెక్టర్ దస్తగిరిబాబు పాల్గొన్నారు.


ఫిర్యాదుదారుల నుంచి సమస్యను వింటున్న ఎస్పీ అధిరాజ్ సింగ్‌రాణా

# జగన్ బెయిల్ రద్దు చేసి జైలుకు పంపాలి

- రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి అరాచకాలకు అడ్డే లేదు
- రాష్ట్ర ప్రజలు ఛీ కొడితే ఢిల్లీ డ్రామాలు మొదలుపెట్టారు
- టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్ర ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నాయకుడు జగన్‌కు సిగ్గు రాలేదని, కొత్తగా ఢిల్లీ డ్రామాలు మొదలు పెట్టారని తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి విమర్శించారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన టీడీపీ రాష్ట్ర నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, నగర అధ్యక్షుడు నాగరాజుయాదవ్‌తో కలిసి విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చాక హత్య రాజకీయాలు పెరిగాయని గగ్గోలు చేస్తూ రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీ వీధుల్లో కొత్త నాటకాలు మొదలు పెట్టారని విమర్శించారు. ఐదేళ్లు దోచేసిన సొమ్ముతో ఢిల్లీ వీధుల్లో నాటకాలు మొదలుపెట్టి రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కర్నూలు జిల్లాలో టీడీపీ నాయకుడిని హత్య చేసింది వైసీపీ వారు కాదా అని ప్రశ్నించారు. హత్య, దోపిడీ సంస్కృతికి వైసీపీకే చెల్లిందని ఎద్దేవా చేశారు. మీ చెల్లెలు షర్మిల, సునితలు మీ గురించి ఊరు, వాడా చెబుతున్నారన్నారు. మెగా డీఎస్సీ వంటి ఎన్నో హామీలను అమలు చేసిన ఘనత టీడీపీదేనన్నారు. ఎలాగైనా చంద్రబాబు బ్రాండ్‌ను చెడగొట్టడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారం కోల్పోయిన జగన్‌కు పిచ్చి ముదిరిందన్నారు. రాష్ట్రంలో ఐదేళ్లపాటు చేసిన అరాచకాలకు అడ్డు, అదుపు లేకుండాపోయిందని, అధికారాన్ని అడ్డం పెట్టుకొని కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకున్నారని, కేంద్ర ప్రభుత్వం ఉపేక్షించకుండా జగన్ బెయిల్‌ను రద్దు చేసి తక్షణమే అరెస్టు చేసి జైలుకు పంపాలన్నారు. ఫ్యాక్షన్‌రాజకీయాలు మాని ప్రజా సమస్యలపై సూచించారు. ఆకెపోగు ప్రభాకర్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన 40రోజుల్లోనే ప్రజలు హర్షించే విధంగా పాలన అందిస్తుంటే జగన్ ఓర్వకలేక రాష్ట్రపతి పాలన డిమాండ్ చేస్తున్నారని విమర్శించారు. నాగరాజుయాదవ్ మాట్లాడుతూ శవం లేనిదే జగన్ రాజకీయం చేయలేదని, 2009లో తండ్రి, 2019లో బాబాయ్ శవాలతో రాజకీయం చేశాడని, ఇప్పుడు మళ్లీ శవరాజకీయాలు మొదలు పెట్టారని విమర్శించారు. ఈ సమావేశంలో మైనార్టీ నాయకులు షేక్షావలి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పాలకుర్తి తిక్కారెడ్డి


మాట్లాడుతున్న జేసీ నారపురెడ్డి మౌర్య

### కర్నూలు జిల్లాలో పని చేయడం

# చాలా సంతృప్తినిచ్చింది : జేసీ

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు జిల్లాలో పనిచేయడం చాలా సంతృప్తినిచ్చిందని బదిలీపై తిరుపతికి వెళ్తున్న కర్నూలు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అన్నారు. సోమవారం ప్రజా పరిష్కారర కార్యక్రమం అనంతరం తిరుపతి మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయిన నేపథ్యంలో రిలీవ్ అయి వెళ్తున్న సందర్భంగా జేసీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సర్వసాధారణమన్నారు. విభజన తర్వాత నంద్యాల జిల్లాలో విధులు నిర్వహించానని, అయితేనంద్యాల జిల్లాతో పోలిస్తే కర్నూలు జిల్లాలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్న జిల్లాలో మళ్లీ పోస్టింగ్‌రావడం చాలా అదృష్టంగా భావిస్తునన్నారు. జిలాలలో గొడవలు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. ఇక్కడ ఇప్రజలు చాలా మృదుస్వభావులన్నారు. ముఖ్యంగా ఆదోని సబ్‌కలెక్టర్, పత్తికొండ ఆర్డీవో, కర్నూలు ఆర్డీవో, అందరూ తహసీల్దార్లు సహాయ, సహకారాలు పూర్తిస్థాయిలో అందించారని తెలిపారు. ముఖ్యంగా ఎన్నికల్లో అందరూ మంచి సహాయ, సహకారాలు అందించారన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌వో మధుసూదన్‌రావు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మీటేతండాలో వజ్రం లభ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా తుగ్గలి మండలం మీటేతండాలో సోమవారం రైతుకు వజ్రం దొరికింది. మీటేతండాకు చెందిన రైతు తన పొలంలో పనులు చేసుకుంటూ ఉండగా వ్యవసాయ పనులు చేసుకుంటుండగా ఆ రైతుకు వజ్రం లభ్యమైంది. ఈ వజ్రాన్ని జొన్నగిరిక చెందిన ఓ వజ్రాల వ్యాపారి రూ.1.10లక్షలకు కొనుగోలు చేసినట్లు తెలిసింది. ఈ సంవత్సరం దాదాపు ఇప్పటికే 40వజ్రాలు దొరికినట్లు తెలుస్తోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ప్రతిరోజు ఈ ప్రాంతంలో వజ్రాల కోసం అన్వేషణ చేస్తూ ఉంటారు.

# కనిపించని స్వచ్ఛత

- ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయాలు బురదమయం
- దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న జనం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు ఆర్డీవో కార్యాలయం ఆవరణం అపరిశుభ్రతకు నిలయంగా మారింది. చినుకు పడితే చిత్తడి మారుతోంది. వర్షపు నీరు నిల్వ నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. ఆర్డీవో కార్యాలయం ఆవరణలోనే కర్నూలు రూరల్ తహసీల్దార్ కార్యాలయం, దిశా పోలీసుస్టేషన్, మహిళా జైలు, సంగీత కళాశాల ఉన్నాయి. ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయ సమీపంలో వర్షం వస్తే చెరువును తలపిస్తుంది. దీంతో కార్యాలయాలకు వెళ్లడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం అధికారులు ఈ రహదారి వెంట విధులకు వెళ్లి తిరిగి వస్తున్నా వారు ఏ మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. కార్యాలయం పందులకు ఆవాసంగా మారింది. కార్యాలయం ఆవరణలో పందులు విచ్చలవిడిగా సంచరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.


కార్యాలయం దారి వెంట నిలిచిన వర్షపు నీరు


కార్యాలయ ఆవరణలో పేరుకపోయిన బురద